జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 23 జూన్ 2025 పేజీలు : 10



## ఇలా అయితే ఇందిరమ్మ ఇల్లు కట్టినట్టే

**సిండికేట్ గా మారుతున్న మేస్త్రీలు**

**ఇదే బాట పట్టేందుకు సిద్ధమవుతున్న సీకు, సిమెంట్ వ్యాపారులు**



పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చాలని ఓ మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పలువురు లబ్ధిదారులను గుర్తించి మంజూరు పత్రాలను అందజేశారు.

# బాల్యంపై బ్యాగుల భారం

- చదువు చారెడు..పుస్తకాలు బోలెడు
- చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- స్థాయికి మించిన పుస్తకాల మోత
- విద్యార్థుల్లో పెరుగుతున్న అసహనం



అమ్మా భుజం, వెన్నునొప్పి వస్తుంది. కాళ్లు గుంజుతున్నాయి. అంటు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన వికాస్ బ్యాగ్ టేబుల్పై పెట్టి విశ్రాంతికి ఉపక్ర మించాడు. ఇంటికి రాగానే నీరసం, ఏమీ తినలేదు తాగలేదు. అసహనానికి గురవుతాడు. ఇదీ విద్యా సంవత్సరం ఆరంభంలో ప్రతీ ఇంట్లో పిల్లలు పలికే అవస్థల పలుకులు. ఎందుకంటే వారి వయస్సుకు మించిన పుస్తకాల బరువు మోస్తున్నారు.




## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నోషి ల్యాబ్ చేయూత

- నోషి ల్యాబ్ సహకారంతో పాఠశాలల్లో వసతులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

## చేనేత సమస్యలను ప్రధాని మోడి దృష్టికి తీసుకెళ్లాలని వినతి



చేనేత సమస్యలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కు బిజెపి నాయకులు విన్నవించారు. ఆదివారం రోజున బిజెపి నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడుతూ పోచంపల్లిలో 70 శాతం మంది చేనేత పైన ఆధారపడి జీవిస్తున్నారు. ఒక కుటీర పరిశ్రమల ఉండి ఇక్కడ చేనేత కళాకారులు జీవనం సాగిస్తున్నారు.

## మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టించి తీరుతాం

**మంత్రి పొంగులేటి**

**నకిరేకల్‌లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ**

మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టించి తీరుతామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



# బాల్యంపై బ్యాగుల భారం

**చదువు చారెడు..పుస్తకాలు బోలెడు**
**చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం**
**స్థాయికి మించిన పుస్తకాల మోత**
**విద్యార్థుల్లో పెరుగుతున్న అసహనం**





**నిడమనూరు,జూన్ 22(ప్రజాజ్యోతి):** అమ్మా భుజం, వెన్నునొప్పి వస్తుంది. కాళ్లు గుంజుతున్నాయి. అంటు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన వికాస్ బ్యాగ్ టేబుల్పై పెట్టి విశ్రాంతికి ఉపక్ర మించాడు. ఇంటికి రాగానే నీరసం, ఏమీ తినలేదు తాగలేదు. అసహనానికి గురవుతాడు. ఇదీ విద్యాసంవత్సరం ఆరంభంలో ప్రతీ ఇంట్లో పిల్లలు పలికే అవస్థల పలుకులు. ఎందుకంటే వారి వయస్సుకు మించిన పుస్తకాల బరువు మోస్తున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు ప్రీస్కూల్ (ఎల్ కెజీ, యూకేజీ)లోని హెూంవర్క్, డ్రాయింగ్ నోట్ బుక్స్ ఇస్తూ కేజీల కొద్ది బరువున్న పుస్తకాలను కట్టబెడుతున్నారు. వాటిని రోజు స్కూళ్లకు మోసుకెళ్లేందుకు పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు. ఎల్ కేజీ లోనే సుమారు 7 కేజీల బరువు మోయాల్సి వస్తుందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం ఊహించుకోవ చ్చు. బుడిబుడి అడుగులు వేస్తూ హాయిగా చదువుకోవాల్సిన పిల్లలను పోటీతత్వం కారణంగా తల్లిదండ్రులు చదువుపేరుతో ఒత్తిడి పెంచుతున్నారు.దీంతో బాధను బయటకు చెప్పుకోలేక చిన్నారులు లోలోన మదనపడుతున్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, కంపాక్స్, టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ ఇలా వయ స్సుకు మించిన అధికభారం మోస్తున్ననారు.-చదువు చారెడు ..పుస్తకాలు బోలేడు ఒచదువు చారెడు .. పుస్తకాలు బోలేడు అన్న చందంగా ఉంది విద్యార్థుల దుస్థితి. బరువు పెరిగే కొద్ది విద్యార్థుల్లో వెన్నుపూస నొప్పి వస్తుంది. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు భవనాల్లో ఉండటంతో మూడు నాలుగు అంతస్తులు ఎక్కాల్సి వస్తుంది. రోడ్డుపై నడవడం గగనం కాగా నాలుగు అంతస్తుల భవనం మెట్లెక్కడం ఎంత కష్టమో యాజమాన్యాలు గమ నించడం లేదు. పిల్లలు కాన్వెంట్ చదవులతో ఉన్నత స్థితికి చేరాలని ఆరాట పడుతారేమో కానీ వారి బరువు భారం గురించి కీసమంతైనా తల్లిదండ్రులు ఆలోచించడం లేదు. యశాపాల్ కమిటీ చేసిన సిఫార్సులు కూడా అమలు కావడం లేదు. ఏటా విద్యా సంవత్సరం ఆరంభంలో పుస్తకాల బరువుపై చర్చ జరుగుతుంది. విద్యార్థి సంఘాల ఆందోళనలు చేయడం షరా మామూలే. అయితే విద్యాశాఖ అధికారులు చిత్తశుద్ధితో సిఫార్సులు అమలు చేస్తే విద్యార్థులకు పుస్తకాల బరువుతో పాటు వారిలో మానసిక ఆందోళన తగ్గుతుంది. -తల్లిదండ్రులు ఏం చేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులు తగిన సూచనలు పాటిస్తే మంచిది. పిల్లలు ఎన్ని పుస్తకాలు తీసుకెళ్ళాలి. బ్యాగ్ బరువు ఎంత వరకు ఉండాలో స్వయంగా చూడాలి. 1నుంచి ఐదోతరగతి విద్యార్థుల బ్యాగ్ బరువు 2 నుంచి 5కేజీల వరకు ఉండేలా బ్యాగ్ బరువు ఏడు కేజీలలోపు ఉండాలి. ఎక్కువగా ఉండకుండా చూడాలి. బ్యాగులు కూడా తక్కువ బరువు ఉన్నవి కొనుగోలు చేయడం వల్లన బరువును తగ్గించవచ్చు. -నిబంధనలు బేఖాతర్.. విద్యార్థుల పుస్తకాల బరువు ఎంత ఉండాలి.. ఎలాంటి విద్యను అందించాలి. విద్యావిధానం అమలు గురించి ఒకమిటీ చేసిన సిఫార్సులు బుట్టదాఖలు అవుతున్నాయి. ఏవిద్యా సంస్థల యాజమాన్యం కూడా సిఫార్సులను పరిగణ లోకి తీసుకున్న పాపానపోవడం లేదు. విద్యాశాఖ అధికారులు కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు శాపంగా మారారనే ఆరోపణలు ఉన్నాయి. దేశంలోని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం 1992లో యూజీసీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ యశ్పాల్ నేతృత్వంలో సిఫార్సు కమిటీని నియమించింది. వారు దేశంలోని విద్యావ్యవస్థలల్లో అధ్యయనం చేసి కేంద్రానికి పలు సిఫార్సులు చేశారు. వాటిని కేంద్ర అమోదిస్తూ ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్రాలకు సూచించింది. 2005 నుంచి విద్యాహక్కు చట్టం ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులు రెండు నుంచి మూడు కిలోల బరువు, ఐదు నుంచి పదోతరగతి వరకు విద్యార్థులు 5 నుంచి 7కిలోల లోపు బరువు ఉండాలని సూచించింది. విద్యార్థులను యంత్రాలుగా చూడరాదని స్పష్టం చేసింది. అయినా ఏప్రభుత్వం కూడా ఆచరణలో అమలు చేయడం లేదు. విద్యాశాఖ అధికారులు సైతం పట్టించుకోవడం లేదు.

## మురుగు కు దారి లేక...
## ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది....!
వెంటనే మురికి కాలువలు నిర్మించాలంటూ కాలనీవాసుల నిరసన



**మిర్యాలగూడ, జూన్ 22,( ప్రజాజ్యోతి ):**కాలనీ ఏర్పడి 2 దశాబ్దాలు అయింది... సరైన రోడ్లు లేవు...మురుగు నీరు పోయేందుకు కాలువలు లేక... మురుగంత రోడ్లపై పారుతూ దుర్గంధం వెదజల్లుతుంది... పాలకులు మారుతున్న మా పరిస్థితి మారటం లేదంటూ ఆదివారం పట్టణంలోని పదో వార్డు రవీంద్ర నగర్ లో వెంటనే మురికికాలువలనునిర్మించాలనికాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు మాట్లాడుతూ రవీంద్రనగర్ లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందన్నారు. డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికి నీరు రోడ్లపై వచ్చి చేరుతుందని దీని వలన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రవీంద్ర నగర్ ఏర్పడి 20 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు రోడ్లు డ్రైనేజీ లేకపోవడంతో ప్రజలుఇబ్బందులుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాలువలు లేకపోవడం కారణంగా మురికి నీరు ఇళ్ల మధ్యనే నిల్వ ఉండి తీవ్ర దుర్గంధ వెదజల్లుతుంద న్నారు. డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగుపరచాలని గతంలో అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. వెంటనే రవీంద్ర నగర్ లో డ్రైనేజీ కాలువలు నిర్మించాలని లేనిపక్షంలో కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు కొనతం నీరజ, మల్లేష్, మారోనీ,సిలివేరు వేణు, అన్వర్, కవిత, జ్యోతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## యువకులు డ్రగ్స్ నుండి అప్రమత్తంగా ఉండాలి



**నాగారం జూన్ 22 ప్రజా జ్యోతి.** యువకులు డ్రగ్స్ నుండి అప్రమత్తంగా ఉండాలి నాగారం మండల ఎస్ఐ ఐలయ్య అని అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నాగారం సర్కిల్ పరిధిలోని నాగారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై ఐలయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. యువత విద్యార్థులు బాలలు రేపటి దేశ భవిష్యత్తు అని మీలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారు అన్నారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల మన యొక్క నాడీ వ్యవస్థ మన ఆధీనంలో ఉండదు అని తద్వారా శక్తి నిర్వీర్యం అవుతుందని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# అర్ధ శతబ్దాపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తుంగతుర్తి, జూన్ 22,(ప్రజా జ్యోతి):** అర్ధ శతబ్దాం తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల లో 1974-75 లో 8వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సిహెచ్ మల్లయ్య ఆధ్వర్యంలో స్థానికంగా అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. తాము సుదీర్ఘకాలం తర్వాత, కలుసుకున్న మిత్రులందరూ తమ తమ పంచుకొని ఆత్మీయతను చాటుకున్నారు. తమ నుండి గతించిన తోటి విద్యార్థులకు ఉపాధ్యాయుల కు అంజలి ఘటించారు. 50 సంవత్సరాల తరువాత విడిపోయిన తమ స్నేహితులను ఒక వేదిక మీదికి చేర్చడం ఒక అద్భుతం అని తమ జీవితం లో మరుపురాని ఘట్టం గా గుర్తుపెట్టుకుంటామన్నారు. తమ కు 64 సంవత్సరాలు ఉంటాయని, తాము 5 తరాలను చుసినవారవడం, మేము మరల కలుసుకొని మాట్లాడుకోవడం, నేర్చుకున్న అనుభవాలను పంచుకున్నారు. తమ గురువులు రంగారెడ్డి, అహల్య, సోమయ్య, సత్తయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అర్ధ శతాబ్దం తర్వాత అందరిని ఒకే చోట కలుసుకునే విధంగా చేసిన ఆర్గనైజర్ లను అభినందించారు. ఈ అపూర్వక కలయిక లో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బింగి లక్ష్మయ్య, పోగుల వెంకట్ రెడ్డి, దొంగరి గోవర్ధన్, సోమిరెడ్డి, పద్మ, యాదగిరి, వెంకటయ్య, వెంకటమ్మ, పిచ్చమ్మ తో పాటు పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా ఇస్తున్న కార్మిక భీమా

**మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అందించిన లేబర్ ఇన్సూరెన్స్ కార్డుతో ఎంతోమందికి ఆర్థిక లబ్ధి**

**గౌడ్ చర్ల సత్యనారాయణ గౌడ్.. కార్మిక విభాగం నియోజకవర్గ ఇన్చార్జి**

**తుంగతుర్తి,జూన్ 22, (ప్రజా జ్యోతి):** భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక సంక్షేమం కోసం కార్మిక భీమా భరోసా కార్యక్రమం ను చేపట్టి ఎందరో కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ కార్మిక విభాగం నియోజకవర్గ ఇన్చార్జి గౌడ్ చర్ల సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన భవనం నిర్మాణ కార్మికురాలు జెగ్రిపోతుల ధనమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమెకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ఉన్నందువల్ల ఆర్థికలబ్ధి అందుతుందన్నారు.. ఆమెకు ఇన్సూరెన్స్ ద్వారా ఒక లక్ష 30000 రూపాయలు అందుతుందని తెలిపారు. నిరుపేదలైనటువంటి భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను వారి ఆర్థిక సహాయంతో అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



అందించిన లేబర్ ఇన్సూరెన్సు కార్డు తోనే బండరామారం కు చెందిన కార్మికురాలు అనారోగ్యంతో మరణించడం వల్ల వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత లబ్ది అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, కోడిదల వెంకన్న, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, వీరమళ్ళ ఉప్పలయ్య, ఎల్లయ్య,యాదయ్య పాల్గొన్నారు.

# డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తుంది

**మత్తు చిత్తులో పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు**

**కూలీలకు అవగాహన కల్పించిన ఎస్ఐ.. క్రాంతి కుమార్**

**తుంగతుర్తి, జూన్ 22, (ప్రజా జ్యోతి):** డ్రగ్స్, మాదకద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, వాటి మత్తులో పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక కూలీలకు ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, వాటిని మానేస్తే జీవితం ఖుషి అవుతుందని అన్నారు. మదకద్రవ్యాలను రూపుమాపటానికి ప్రతి ఒక్కరూ సైనికుల వలే పనిచేయాలని వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చి దిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా పాటుపడాలని



అన్నారు. ఈ డ్రగ్స్ అనే మహమ్మారి వల్ల మన పిల్లలు మన బావి భారత పౌరులు ప్రమాదంలో పడుతున్నారని వీటిని రవాణా జరగకుండా ఎక్కడికి అక్కడికి నివారించాలని కోరారు. దీనికోసం జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో పటిష్టంగా పనిచేస్తున్నామని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలని చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**41 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు**

**గరిడేపల్లి,జూన్ 22,(ప్రజా జ్యోతి):**ఉసూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982–83 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 41 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు, పూర్వవిద్యార్థులు మూలగుండ్ల సీతారాంరెడ్డి, ఈగ శ్రీనివాస రావు,కృష్ణ, ఒంటెద్దు వెంకట్ రెడ్డి,బండారు పిచ్చయ్య,నలబోలు సైదిరెడ్డి, ధనమ్మ,అలుగుబెల్లి సైదిరెడ్డి, గుమ్మిత నర్సిరెడ్డి,ఇతర విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**హాలియా, జూన్22(ప్రజా జ్యోతి) :** మండలంలోని పూర్వ వివేకానంద విద్యాలయంలో2008 –2009 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 17 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా తిరుగుతూ చిన్ననాటి స్మృతులు నెమరు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుర్రం ప్రభాకర్ రెడ్డి,గుర్రం సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సైదులు, ఉపాధ్యాయులు సయ్యద్, సోమయ్య, చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సన్మానించారు.

## అవగాహనతో డ్రగ్స్ నిర్మూలన సాధ్యం

**కోదాడ రూరల్ సీ ఐ రజిత రెడ్డి**




**కోదాడ రూరల్ జూన్ 22 (ప్రజా జ్యోతి):**మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు కోదాడ రూరల్ స్టేషన్ పరిధి జాతీయ రహదారిపై రామాపురం ఎక్స్ రోడ్ వద్ద సీఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవర్లకు, హమాలిలకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా ఎస్పీ నరసింహులు ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఎక్కడైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించి నివారించడంలో సహకరించాలని కోరారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవించడం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుంది అన్నారు. ఆరోగ్యం పాలవుతారు,కుటుంబ పెద్ద అనారోగ్యం చెందితే కుటుంభం దిక్కుతోచని స్థితిలో పడుతుంది అన్నారు. ఈ మత్తు పదార్థాల వల్ల జరుగుతున్న అనర్థాలను గమనించాలని అవగాహన వాటితోటే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రోజువారి కూలీ జీవనం గడుపుతూ వచ్చిన డబ్బులను మత్తు పదార్థాల కోసం వృధా చేసుకోవద్దని ఆర్థికంగా నష్టపోవద్దని సిఐ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అనిల్ రెడ్డి పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నోషి ల్యాబ్ చేయూత

- నోషి ల్యాబ్ సహకారంతో పాఠశాలల్లో వసతులు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు





చౌటుప్పల్, జూన్ 23 ( ప్రజా జ్యోతి ) విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది. నేటి బాలలే రేపటి భావి పౌరులుగా తీర్చిదిద్దేది పాఠశాలల్లోనే. అందుకే గుడికి చేసే ఉపకారం కంటే బడికి చేసే సాయం ఎక్కువ అంటారు. అటువంటి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఉపయోగపడే పనుల కోసం నోషి ల్యాబ్ యాజమాన్యం ముందుకు వచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నారు.

**దేవలమ్మ నాగారం పాఠశాలో అభివృద్ధి పనులు**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి నోషి ల్యాబ్ యాజమాన్యం సహాయ సహకారాలు అందించాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు గ్రామస్తులు కోరారు. తక్షణమే స్పందించి నోషి ల్యాబ్ యాజమాన్యం పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చింది. స్థానిక నాయకులు, పాఠశాలల ఉపాధ్యాయులతో చర్చించింది. అభివృద్ధిలో భాగంగా విద్యార్థులకు షూ,టై,నోటు బుక్స్, వీటితో పాటు రెండు పాఠశాల భవనాలు, పాఠశాలలో గ్రంథాలయం,సైన్స్ ల్యాబ్, ఏర్పాటు, ప్రహరీ చుట్టూ సోలార్ పెంషింగ్, పాఠశాల గ్రౌండ్లో గ్రీనారి, క్రీడా మైదానం అభివృద్ధి మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**

నోషి ల్యాబ్ యాజమాన్యం గ్రామాని అభివృద్ధి చేయదంతో పాటు, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ పాఠశాల అభివృద్ధి కి సహాయ సహకారాలు అందించడం పట్ల దేవలమ్మ నాగారం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో చేపట్టిన పనులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు అంటున్నారు. పాఠశాల, విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నోషి ల్యాబ్ యాజమాన్యం కు దేవలమ్మ నాగారం ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# డ్రగ్స్ మహమ్మారిపై గ్రామ గ్రామాన పోలీసుల అవగాహన



**మిర్యాలగూడరూరల్, జూన్ 22,( ప్రజాజ్యోతి ):** మహమ్మారిలా యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలంటూ పోలీసులు ఆదివారం మిర్యాలగూడ మండలంలోని గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమం చేపట్టారు. నందిపాడు గ్రామంలో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఎస్సై లక్ష్మయ్య మాట్లాడుతూ నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో మండలంలోని 46 గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల గ్రామ పోలీస్ అధికారి వాడవాడనా ప్రజల వద్దకు వెళ్లి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా నిరంతరం పర్యవేక్షించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉందన్నారు. డ్రగ్స్ రవాణా, అమ్మకాలపై ఇలాంటి సమాచారం ఉన్న వెంటనే పోలీసులకు తెలుపాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట ఏ ఎస్ ఐ రాములు, సిబ్బంది ఉన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.



**మునగాల జూన్ 22 (ప్రజా జ్యోతి):-** యువకులు ,ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల యువతకు,ప్రజలకు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో సూచించారు.మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకోవద్దన్నారు.మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురి కాకుండా చూడాలన్నారు. సరదాగా మత్తు పదార్థాలను అలవాటు చేసుకొని బానిసలుగా మారుతున్నారని పిల్లల నడవడిక పై తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు, ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని అన్నారు.నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న ఈ విషయన్ని గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాని నుండి ఆదిలోనే తుంచి వేయాలని కోరారు.

## రాజన్నగూడెంలో ఘనంగా బొడ్రాయికి పూజలు



నిడమనూరు, జూన్ 22(ప్రజాజ్యోతి): మండలంలోని రాజన్నగూడెంలో బొడ్రాయి, ముత్యాలమ్మ, దేవతల విగ్రహాల ప్రతిష్ఠ అనంతరం ఆదివారం, బోనాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంధుమిత్రులతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈనెల8న బొడ్రాయి(నాబిశిల) ప్రతిష్ఠ, ముత్యాలమ్మ, కోటమైసమ్మ ,ఈదమ్మ, మైసమ్మ, నవగ్రహాలు ఇతర దేవత విగ్రహాలతోపాటు, రామాలయానికి సుదర్శన చక్ర హెూమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాణప్రతిష్ఠ పూజలతో ఆదివారం పెద్ద ఎత్తున బోనాలు బలిపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యదుళ్ల పద్మ,మాజీ సర్పంచ్లు ముంగి శివమారయ్య, మండలి సునితా రవి కుమార్, మాజీ ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీ వెంకట్ రెడ్డి,చిన్న లింగయ్య, మండలి నాగేందర్ ,మాజీ పిఏసిఎస్ చైర్మన్ మజ్జిగపు దయాకర్ రెడ్డి,బీజేపీ జిల్లా నాయకుడు వై వినీల్ రెడ్డి, నాగిరెడ్డి, రామకృష్ణ, మండలి పుల్లయ్య వినోద్, మండలి సత్యనారాయణ, బొడ్డు రవి, శ్రీనివాస్, ప్రభాకర్, రాముడు, గ్రామ పెద్దలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోల నాగేశ్వరరావు



**హుజూర్ నగర్, జూన్ 22 (ప్రజా జ్యోతి): పట్టణానికి చెందిన** కోల నాగేశ్వరరావు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఆదివారం ఎన్నికయ్యారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర మహాసభ సందర్భంగా తెలంగాణ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర ఎన్నిక కాగా కోల నాగేశ్వరరావుకి నియామక పత్రంను రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లేపల్లి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. మూడు దశాబ్దాలుగా హుజూర్ నగర్ ప్రాంతంలో మున్నూరు కాపుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని అన్నారు. తన నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కోల నాగేశ్వరరావు నియామకం పట్ల మున్నూరు కాపు సంఘం నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు, శాసనాల నాగ సైదయ్య, కాసర్ల నాగేశ్వరరావు, పి. నాగేశ్వరరావు, గంధం శ్రీనివాసు, సి. రాఘవయ్య, వెంకటేశ్, రాము లు హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉచిత విద్య వైద్యం అందించాలి

**వలిగొండ జూన్22(ప్రజాజ్యోతి న్యూస్):** దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని పులిగిల్లలో అమరజీవి వేముల మహేందర్ నాల్గవ వర్ధంతి సందర్భముగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ సిపిఎం అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఉచిత వైద్యం ఉచిత విద్య అందిస్తుందని దేశంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచిత విద్యా వైద్యాన్ని అందించగలరా అని ప్రశ్నించారు. దేశంలో రాష్ట్రంలో పేదలు, వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలు విద్యా వైద్యానికి వారి యొక్క సంపాదనలో 85% ఖర్చు చేస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయని, వారు అప్పులు చేసి విద్య వైద్యాన్ని పొందాల్సిన పరిస్థితి వస్తుందని, ప్రభుత్వం ప్రభుత్వ విద్య మరియు వైద్యాన్ని నామమాత్రంగా అమలు చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని అన్నారు. పేదలు నాణ్యమైన విద్యను,వైద్యాన్ని ఎందుకు అందుకోలేకపోతున్నారో దీనికి కారకులు ఎవరో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహేందర్ ప్రజా నాయకునిగా,ప్రజా ప్రతినిధిగా నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాటం చేసి అనేక పోరాటాలు నిర్వహించారని వారి స్ఫూర్తితో




ప్రజా సమస్యలపై ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి,నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి, వాకిటి వెంకటరెడ్డి,తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కళ్లెం సుదర్శన్ రెడ్డి, దొడ్డి బిక్షపతి, వేముల నాగరాజు, మారబోయిన నరసింహ,బుగ్గ అయిలయ్య, బుగ్గ చంద్ర మౌళి, ఫైళ్ళ వీరారెడ్డి, వడ్డమాని వెంకటయ్య, వడ్డమాని మధు, బుగ్గ ఉదయ్, వేముల జ్యోతిబస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మాధవరం గ్రామ నూతన గ్రామశాఖ ఎన్నిక

ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులుగా కొత్తపల్లి మల్లయ్య మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి మునగాల మండల కో ఇన్చార్జ్ ఇంచార్జ్ పాతకోట్ల నాగరాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ

**మునగాల జూన్ 22 (ప్రజా జ్యోతి):-** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాలలోని నూతన గ్రామ శాఖలు మండల శాఖలు నిర్మాణంలోని భాగంగా ఆదివారం, మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామంలో జరిగిన, ఎమ్మార్పీఎస్, నూతన గ్రామకమిటీ ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది, ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ అధ్యక్షులుగా కొత్తపల్లి మల్లయ్య మాదిగ, ఉపాధ్యక్షులు కత్తి లక్ష్మణ్, ప్రధానకార్యదర్శిగా చిటికెల నాగేంద్రబాబు, కార్యదర్శిగా పోకల వెంకన్న, కోశాధికారిగా వల్లపు దాస్ చంటి, ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి కృష్ణయ్య,లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్, జిల్లాప్రధాన కార్యదర్శి,మునగాల మండల కో ఇన్చార్జిపాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి.



మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,లు పాల్గొని వారు మాట్లాడుతూ జులై 7న, జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జెండా దిమ్మెలు నిర్మించుకొని ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని మాదిగ సమాజం కోసం అంకితం చేశాడని ఆయన పోరాట ఉద్యమ ఫలితమే ఈరోజు ఏబిసిడి వర్గీకరణ జరిగిందని ఈ వర్గీకరణ ఎస్సీలుగా పిలవబడే 59 ఉప కులాలకు వర్తిస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో అరుణ్, రాకేష్, రామ్ చరణ్, రాధాకృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు...

# చేనేత సమస్యలను ప్రధాని మోడి దృష్టికి తీసుకెళ్లాలని వినతి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి)** చేనేత సమస్యలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కు బిజెపి నాయకులు విన్నవించారు. ఆదివారం రోజున బిజెపి నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడుతూ పోచంపల్లిలో 70 శాతం మంది చేనేత పైన ఆధారపడి జీవిస్తున్నారు. ఒక కుటీర పరిశ్రమల ఉండి ఇక్కడ చేనేత కళాకారులు జీవనం సాగిస్తున్నారు. అదేవిధంగా మూడు జిల్లాలలో ఈ చేనేతపై లక్షలాదిమంది చేనేత కళాకారులు జీవనం సాగిస్తున్నారు. ఇక్కత్ డిజైన్లు ప్రింటింగ్ గురి కావడం వలన నిజమైన చేనేత కళాకారులకు మార్కెటింగ్ అండ్ డిమాండ్ లేక రోడ్డుపై పడవలసిన పరిస్థితి ఏర్పడ్డది ఈ యొక్క సమస్యను ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారిలో బిజెపి జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ జిల్లా



చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవ లింగం పోచంపల్లి టౌన్ అధ్యక్షులు డబ్బికార్ సాహెబ్ ప్రధాన కార్యదర్శి ఏలే శ్రీనివాస్ ఉన్నారు.

## ఆరూర్ పాల సంఘం చైర్మన్ గా నిమ్మల స్వామి ఎన్నిక



**వలిగొండ జూన్22(ప్రజాజ్యోతి న్యూస్):** మండల పరిధిలోని అరూరులో ఆదివారం నిర్వహించిన పాల సంఘం ఎన్నికలలో చైర్మన్ గా నిమ్మల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. సంఘం సభ్యుల సమస్యల పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టెడి జనార్ధన్ రెడ్డి, బుర్ర శ్రీశైలం,మురళీధర్ రెడ్డి,రెబ్బస సత్తయ్య, బండారు నరసింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి, జినుకల దానయ్య, ఆవుల స్వామీ,బండి రవికుమార్, ఆవు ల అంజయ్య, కోయగుర మధు, రెబ్బస్ సత్యనారాయణ, జక్కిడి నర్సిరెడ్డి,బుర్ర శ్రీశైలం,పెద్దిటి మురళీధర్,రెబ్బస్ ఫైళ్ల బూసి రెడ్డి,పుర్మ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవా...కరుణించవా ఇకనైనా...!

ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్న రైతన్నలు...

చినుకమ్మ- నేల చిన్న బోయే చూడమ్మా...



**నాంపల్లి, జూన్, 22(ప్రజా జ్యోతి):** 2025-2026 సంవత్సరంలో ఖరీఫ్ ఆరంభంలోనే వర్షాలు కురవడంతో రైతులు సంతోషపడ్డారు. రైతన్నలు ఆలస్యం చేయకుండా పంట పొలాలు దుక్కి దున్ని విత్తనాలు విత్తుకున్నారు. కానీ దురదృష్టవశాత్తు తీరా విత్తనాలు మొలకెత్తే సమయానికి వరుణ దేవుడు కరుణించక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ఆరుగాలం కష్టించే రైతన్నలు వరుణ దేవుడి కరుణ కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. మబ్బులు పట్టి ఊరించడం. వరుణ దేవుడు కరుణించుకుపోతాడా..! అని గత వారం, పది రోజుల నుంచి రైతన్నలు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముందు మురిపించి... ముఖం చాటేసిన వరుణదేవుడని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. శనివారం సాయంత్రం భారీగా వర్షం కురుస్తుందని, గింజలు మొలకెత్తుతాయని రైతన్నలు సంతోషం పడేలోపు, పడ్డట్టే పడి వరుణదేవుడు ఆశ జూపి కనికరించకుండా పోయాడు. వర్షం లేక రైతన్నల అవస్థలు - ముఖం చాటేయడంతో దంచి కొడుతున్న ఎండలు నాటిన విత్తనాలు ఎండిపోతున్నాయి. కొందరు మొలకలు ఎండిపోకుండా నీళ్లు పోసి కాపాడేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. రోజు సాయంత్రం మబ్బులు పట్టి వర్షం కురుస్తుందని ఆశగా ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ వరుణ దేవుడు వచ్చినట్లే వచ్చి ముఖం చాటేస్తున్నాడు. ఒక పక్క అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోతతో పెట్టిన గింజలు బూజుపట్టి పనికి రాకుండా పోతున్నాయని రైతన్నల ఆందోళన. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు ఇచ్చినపట్టికీ, వేల రూపాయలు అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి తలలు పట్టుకుంటున్నారు. దుక్కులు దున్ని విత్తనాలు విత్తి వర్షం కోసం ఎదురు చూస్తూ... మరోసారి విత్తనాలు కొనుగోలు చేసుకోక తప్పదని ఆలోచనలో రైతన్నలు పడ్డారు.

# బదిలీ స్థానం చేరకుండానే... బ్రతుకు తెల్లారిపోయింది

**స్కూటీని ఢీ కొట్టిన లారీ.. యువకుడి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**



**మిర్యాలగూడ, జూన్ 22,( ప్రజాజ్యోతి ):** వెంటాడిన విధి లారీ రూపంలో ఆయువు తీసింది.... బదిలీ స్థానం చేరకుండానే.. బ్రతుకు తెల్లారిపోయింది...మిర్యాలగూడ పట్టణంలోని కోదాడ- జడ్చర్ల హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటీని వెనక నుండి లారీ ఢీ కొట్టడం తో గంధం అరుణ్ (25) అక్కడికక్కడే మరణించగా, మరో యువకుడు రామకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. వన్ టౌన్ సిఐ మోతీరామ్, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం శూన్యం పహాడ్ కు చెందిన గంధం సాల్మన్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. గత కొన్నేళ్లు గా మిర్యాలగూడ పట్టణంలోనే నివాసం ఉంటున్నాడు. అతని చిన్న కుమారుడు గంధం అరుణ్ ఉపాధ్యాయుడు సాల్మన్ కు దేవరకొండ మండలంలోని మరో పాఠశాలకు బదిలీ అయింది. విధులకు అందుబాటులో ఉండేందుకు సమీపంలోని ఇల్లు అద్దెకు తీసుకున్న ఉపాధ్యాయుడు మిర్యాలగూడ నుండి డీసీఎం లో సామాగ్రి తీసుకొని అందులోనే వెళ్తుండగా, అతని కుమారుడైన అరుణ్ మిత్రుడైన మిర్యాలగూడ మండలం రాయిని పాలెం కు చెందిన ఆటో డ్రైవర్ రామ్ రామకృష్ణ తో కలిసి ఆదివారం స్కూటీపై కోదాడ – జడ్చర్ల హైవేపై హాలియా వైపు వెళుతున్నాడు. ఈ క్రమంలో ఎఫ్ సి ఐ సమీపంలో ధాన్యంలోడుతో అదే దిశలో వెళు న్న లారీ స్కూటీని వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో స్కూటీ పై నుండి లారీ కింద పడి అరుణ్ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు, మరో యువకుడు రామకృష్ణ తీవ్ర గాయాల పాలు కావటంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోతిరామ్ తెలిపారు. కాగా చేతికి అంది వచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో అకాల మృత్యుపాలు కావడంతో ఉపాధ్యాయ దంపతులతో పాటు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ దృశ్యం చూపరులను కంటతడి పెట్టించింది.

# ఇలా అయితే ఇందిరమ్మ ఇల్లు కట్టినట్టే


**సిండికేట్ గా మారుతున్న మేస్త్రీలు**

**ఇదే బాట పట్టేందుకు సిద్ధమవుతున్న సీకు, సిమెంట్ వ్యాపారులు**



**చండూరు జూన్ 22 (ప్రజా జ్యోతి)** పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చాలని ఓ మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పలువురు లబ్ధిదారులను గుర్తించి మంజూరు పత్రాలను అందజేశారు. ఇందులో పలువురు ముగ్గు కూడా పోశారు. కానీ ఇక్కడే సమస్య మొదలైంది ఇల్లు కట్టేందుకు వస్తున్న మేస్త్రీలు సిండికేట్ గా మారడంతో ఒక ఇందిరమ్మ ఇల్లు కట్టేందుకు 3 లక్షల నుంచి 3.80లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్లుగా సమాచారం. వాస్తవానికి 2 లక్షల నుంచి 2.50 లక్షల వరకు మేస్త్రీల కూలి అవుతుందని పలువురు చెబుతున్నారు. కానీ మేస్త్రిలంతా సిండికేట్ అవుతూ ఎక్కువ మొత్తంలో అడుగుతున్నట్లుగా పలువు లబ్ధిదారులు చెబుతున్నారు. ఇదే అదునుగా సీకు, సిమెంట్ వ్యాపారులు కూడా సిండికేట్ అయ్యే దిశగా చర్చలు జరుగుతున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఇలా అయితే ప్రభుత్వం ఇచ్చేది మేస్త్రీలకే సరిపోతుందని పేదవాడు అదనపు మొత్తాన్ని భరించే పరిస్థితి ఉండదు. దీంతో ఇప్పటికే పలువురు ముగ్గు పోసినప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కావడం లేదు. ఇలా అయితే డబ్బులు ఉన్నవారు తప్ప పేదలు ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించే పరిస్థితి ఉండదు. దీంతోపాటు ఒక్కో మేస్త్రి 5 నుంచి 10 ఇళ్లు ఒప్పుకుంటున్నారు. ఇలా అయితే ఏకకాలంలో ఇల్లు పూర్తి చేయడం కూడా కష్టమనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపించి ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.ల

## విజయవంతంగా ‘సే నో టూ డ్రగ్స్.. అండ్ ఎస్ టూఫ్ లైఫ్’ సైక్లోథాన్




నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ విభాగం నిర్వహించిన సైక్లోథాన్ విజయవంతమైంది. జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ సైక్లోథాన్‌ను నిర్వహించింది. నార్కోటిక్ సెంట్రల్ బ్యూరో ఆధ్వర్యంలో జూన్ 21న సే నో టూ డ్రగ్స్ అండ్ ఎస్ టూఫ్ లైఫ్ అనే నినాదంతో ఈ సైక్లోథాన్‌ను చేపట్టింది. ఇందులో భాగంగా శనివారం ఉదయం నానక్ రామ్ గూడా స్టార్ ఆస్పత్రి నుంచి ఈ రైడ్ జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైక్లోథాన్‌తో పాటు పలువురు ముఖ్య అతిథులు పాల్గొన్నారు.

## చండూరు టు మర్రిగూడ ప్రధాన రహదారి పై మురికి గుంతలు

**నిర్లక్ష్యం చేస్తున్న పురపాలక అధికారులు**





**చండూరు జూన్ 22 (ప్రజా జ్యోతి)** చండూరు పురపాలక పరిధిలో చట్నీస్ రెస్టారెంట్ దగ్గర అపరిశుభ్రమైన నీరును రోడ్డుపై వదలడం వలన ప్రధాన రహదారి పై మురికి గుంతలు ఏర్పడి. మురికి గుంతల నుండి దుర్వాసన దోమల నుండి చుట్టూ ఉన్న వారికి మురికి గుంతల దుర్వాసన సంభవిస్తుందని స్థానికులు తెలుపుతున్నారు. రహదారి పై ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కానీ చండూరు పురపాలక అధికారులు నిమ్మకు నీరు ఒత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. నిరంతంగా చట్నీస్ రెస్టారెంట్ వద్ద మురికి నీరు గుంతలను నిండి ఉండడం వలన రహదారిపై ప్రయాణించే వాళ్లకు ఇబ్బందులకు గురి అవుతున్నారు.

## మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం

**కోదాడ టౌన్ ఎస్ఐ సుదీర్,**



**కోదాడ టౌన్, జూన్ 22 (ప్రజా జ్యోతి):** మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు యువతకు పౌరులకు కార్మికులకు వివిధ వర్గాల వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా ఈరోజు కోదాడ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో కోదాడ పట్టణ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ ప్రాంగణంలో ఆటో జరిగే అనర్థాలు, ఆరోగ్యపరమైన సమస్యలు, ఆర్థికపరమైన సమస్యలు, కుటుంబాల చిన్నాభిన్నం పిల్లలపై ప్రభావం మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఎస్సై సుధీర్ కుమార్ మాట్లాడుతూ రోజువారి కూలీ జీవనం గడుపుతున్న మీరు డ్రగ్స్ మత్తుకు అలవాటు పడితే ఆర్థికంగా నష్టపోయి అనారోగ్యం పాలయ్యి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కుటుంబ పెద్ద ఆరోగ్యం చినిస్తే ఆ కుటుంబం వీధిపాలవుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలను పట్ల దృష్టి పెట్టాలని పిల్లలు, యువత ఏదైనా కొత్త అలవాట్లకు డాక్టర్స్ ను, ఉపాధ్యాయులను, పోలీసు వారిని సంప్రదించి ఉపయోగించడం వల్ల నాడీ వ్యవస్థ మెదడు వ్యవస్థ మనిషి అధీనంలో ఉండవు అన్నారు. మెదడు వత్తిడికి గురై అనారోగ్యం పాలు అవుతారు అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఎవరైనా ఉపయోగిస్తున్నా ఎవరైనా రవాణా చేస్తున్న ఎవరైనా విక్రయిస్తున్న అలాంటి సమాచారం స్థానిక పోలీసులకు ఇవ్వాలని డ్రగ్స్ నివారణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు.

# మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టించి తీరుతాం

: మంత్రి పొంగులేటి

నకిరేకల్ లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



**నకిరేకల్ జూన్ 22 (ప్రజాజ్యోతి)**బీ మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టించి తీరుతామని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. భూభారతి అమలులో భాగంగా,రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 8 లక్షల, 60,000 దరఖాస్తులు వచ్చాయని,ఆగస్టు 15 నాటికి వీటిలో న్యాయమైన వాటిని పరిష్కరించి రైతులకు స్వతంత్రాన్ని కల్పించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం భూములున్న ఆసాములకు చుట్టమయింది. భూభారతిపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల అరవై వేల దరఖాస్తులు వచ్చాయి. రాబోయే వారం రోజుల్లో వీటన్నిటిని కంప్యూటరైజ్ చేసి న్యాయమైన సమస్యలన్నింటిని ఆగస్టు 15లోగా పరిష్కరిస్తామన్నారు.ఆగస్టు 15 నాటికి రైతులకు భూముల విషయంలో స్వాతంత్రం కల్పిస్తామన్నారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో భూభారతి తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు.అధికార యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలనీ కోరారు. రాష్ట్రంలో అడిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి. అవసరమైతే నిబంధనలు సడలించాలని అన్నారు. అనంతరం సమావేశానికి అధ్యక్షత వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రామన్నపేట, నకిరేకల్ మండలాలకు తహసిల్దార్ కార్యాలయాల భవనాలు మంజూరు చేయాలని,కట్టంగూర్ లో ప్రభుత్వ భూమి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఏళ్లలో ఒక్క ఇల్లు కట్టలేదనీ నేడు ఇండ్ల పంపిణీ పట్టాలు అందజేస్తున్నామని అన్నారు.అను నిత్యం తమ ప్రభుత్వం ప్రజల్లో ఉంటూ ప్రజా పాలనకు అర్థం చెబుతున్నదన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ పిలుపునిచ్చిన గరీబీ హఠావో కు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదనీ పేదరికం తొలగించేందుకు భూ భారతి వచ్చిందన్నారు.భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన అన్ని దరఖాస్తులు ఆగస్టు 15 లోగా పరిష్కరిస్తామన్నారు. పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తున్నదని తెలిపారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారు చేస్తామని లాంటి రాజకీయ జోక్యం లేదనీ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు 30 రోజుల్లో ఇండ్లు మొదలు పెట్టాలని 4 విడతల్లో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లిస్తామన్నారు.అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మందుల సామేలు, శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నల్లగొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, ఆర్ డి ఓ వై అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, మండలాల అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరులో డిఫెన్స్ ప్రాజెక్టు

**మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ జిల్లాలో ప్రతిష్ఠాత్మక రక్షణ రంగ ప్రాజెక్ట్ ఏర్పాటు పై ఆశలు రేకెత్తుతున్నాయి. సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరణకు దేవరకద్ర మండలంలో అవకాశాలను పరిశీలిస్తున్నారు శాస్త్రవేత్తలు, అధికారులు. ఇందుకోసం ప్రభుత్వ తరఫున అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.త్వరలోనే రాష్ట్రంలో మరో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్... అక్కడ ఏర్పాటుకు స్థల పరిశీలనగడచిన కొన్నేళ్లుగా దేశ రక్షణ వ్యవస్థను బలోపేతంపై భారత్ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించేందుకు ప్రణాళికలు వేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్ లోని బాలాపూర్ లో ఈ క్షిపణుల తయారీ యూనిట్ నెలకొల్పబడి ఉంది. దీన్ని విస్తరించాలనే ప్రణాళికలో భాగంగా స్థలాల కోసం అన్వేషణ సాగుతోంది. అయితే ఈ నెల 18న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డితో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రతినిధులను కోరారు. డిఫెన్స్ కారిడార్ ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలు అనుకూలమైనవన్నారు. ఇప్పటికే హైదరాబాద్ లో పలు డిఫెన్స్ సంస్థలున్న నేపథ్యంలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను సైతం విస్తరించాలని కోరారు. ఇందుకోసం ప్రభుత్వ తరఫున అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.అలా సమావేశం ముగిసి మూడు రోజులు గడవకు ముందే బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. ఆర్సీఐ డైరెక్టర్ జనరల్ ఆఫ్ బ్రహ్మోస్ డైరెక్టర్ డా, జైతీర్థ జోషి, ఆర్సీఐ డైరెక్టర్ డా,జీ.ఏ శ్రీనివాస్ మూర్తి, బ్రహ్మోస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా, జీ. ఎ.ఎస్ సాంబశివప్రసాద్ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని చౌదర్ పల్లి, బస్వాయిపల్లి గ్రామ శివారులోని భూములు పరిశీలించారు. వీరికి తోడుగా స్థానిక ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి సైతం భూముల పరిశీలనలో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్, అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉంటుందని భావించారు. ఔటు 44, ఔటు 167 కు మధ్యలో ఉన్న ప్రాంతం కావడంతో రవాణా సౌకర్యాలు అనుకూలంగా ఉన్నాయి. అయితే పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని అధికారులు చెప్పారు.ఇక తాజా స్థల పరిశీలనతో హైదరాబాద్ ? బెంగళూరు డిఫెన్స్ కారిడార్ మళ్ళీ తెరపైకి వచ్చింది. ప్రస్తుతం స్థల పరిశీలన జరిగిన ప్రాంతంలో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు జరిగితే డిఫెన్స్ కారిడార్ కు వేగంగా అడుగులు పడే అవకాశం ఉంది. మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటైతే ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. మిస్సైల్ కు అవసరమయ్యే విడిభాగాలు తయారీకి సంబంధిత ఓటుఇ పరిశ్రమలు అవసరం ఉంటుంది. దీంతో ఇలాంటి వాటితో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించే ఆస్కారం ఉంది.ఇక బ్రహ్మోస్ క్షిపణిని భారత బ్రహ్మాస్త్ర గా భావిస్తారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్షిపణుల్లో బ్రహ్మోస్ ఒకటి. తక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రువుల యాంటీ మిస్సైల్ సిస్టమ్ లకు దొరక్కుండా దూసుకుపోతాయి. బ్రహ్మోస్ క్షిపణుల్లో నాలుగు రకాలు భారత్ వద్ద ఉన్నాయి. ఉపరితలం నుంచి ఉపరితలం, ఆకాశం నుండి ఉపరితలం, సముద్రం నుండి ఉపరితలం, నీటి అడుగు నుంచి అంటే జలాంతర్గాముల నుంచి ఉపరితలానికి ప్రయోగించగలవి. ఈ బ్రహ్మోస్ క్షిపణులు ధ్వని వేగం కంటే 2.8 రెట్లు ఎక్కువ వేగంతో దూసుకుపోతాయి.

## మత్తులో పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు....

మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డి.....



**మోతె జూన్ 22 (ప్రజా జ్యోతి):** డ్రగ్స్, మాదకద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, వాటి మత్తులో పడి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మామిళ్ళ గూడెం గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ప్రజలకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని, వాటిని మానేస్తే జీవితం ఖుషి అవుతుందని అన్నారు. మదకద్రవ్యాలను రూపుమాపటానికి ప్రతి ఒక్కరూ సైనికుల వలే పనిచేయాలని వాటికి సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చి దిద్దుకోవడంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా పాటుపడాలని అన్నారు. ఈ డ్రగ్స్ అనే మహమ్మారి వల్ల మన పిల్లలు మన బావి భారత పౌరులు ప్రమాదంలో పడుతున్నారని వీటిని రవాణా జరగకుండా ఎక్కడికి అక్కడికి నివారించాలని కోరారు. దీనికోసం జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో పటిష్టంగా పనిచేస్తున్నామని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలని చైతన్య పరుస్తున్నట్లు పోలీస్ సిబ్బంది తెలిపారు.

## ధాన్యం టెండర్ల స్కాంపై మౌనం ఎందుకు..?

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్ :** ధాన్యం టెండర్లలో 1100 కోట్ల కుంభకోణం జరిగిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అసెంబ్లీలో కేటీఆర్, హరీష్ రావు మాట్లాడిన ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కోర్టులో బీఆర్ఎస్ ఈ వ్యవహారంపై పిటిషన్ దాఖలు చేసిందని తెలిపారు. అయితే విచారణ సందర్భంగా ప్రభుత్వం కౌంటర్ దాఖలు 16 సార్లు వాయిదా కోరడంలో అంతర్యం ఏంటని నిలదీశారు. అన్ని ఆధారాలతోవిజిలెన్స్ కమిషన్కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ధాన్యం టెండర్లలో కేవలం నలుగురు బిడ్డలు మాత్రమే పాల్గొన్నారు. మద్దతు ధరకు మించి మిల్లర్ల వద్ద రూ. 2230లకు క్వింటాల్ చొప్పున 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. ఇందులో 1100 కోట్ల కుంభకోణానికి తెరలేపారని చెప్పారు. దీనిపై 270 మంది బ్యాంకు ఖాతాలు సేకరించి నగదు బదిలీ అయినట్టు ఆధారాలతో బీఆర్ఎస్ బట్టబయలు చేసిందన్నారు. ఈ స్కామ్ లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హస్తం ఉన్నదని ఆరోపించారు. అక్రమాల ద్వారా సమకూరిన 1100 కోట్లల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు 10 కోట్ల చొప్పున అందజేశారని, ఇందులో కొంత మొత్తాన్ని ఢిల్లీకి మూటలు పంపారని విమర్శించారు..